

# ఆకాశం వంగింది

గొల్లపూడి సీతాదేవి



"రాధా"

"ఓయ్ రాధాదేవీ"

"వస్తున్నా!"

"ఏం చేస్తున్నావు? నవలలో నాయికి కష్టాలే వుందా?" లోపలికొస్తూ అన్నారు నవ్వుతూ.

"నాయకి కష్టాల్లేదుగాని కాఫీ స్టౌమీద వున్నది."

"ఇవాళేం జరిగిందో తెలుసా?" బట్టల మార్చుకోకుండానే కుర్చీలో కూర్చుంటూ అన్నాడు కృష్ణమూర్తి.

"శ్రీవారికెందుకో ఈ వేళ మొహమంతా మందహాసపు పూతా, మాటల్లో ఉత్సాహపు మేళవింపు"

"ఏం, రోజూ ఏడుపు మొహంతో వుంటున్నానా?"

"ఉండండి, కాఫీ తీసుకువస్తాను".

"నాకు మాత్రం తగ్గించి తీసుకురా!"

కాఫీ చేపిస్తూ "ఏం విశేషం?" అన్నది

"టిపాట్ట తగిలింది!"

"ఎవరిదో?"

"ఎవరిదో మిత్రుడిది"

"భార్య గర్భవతి అయినందుకా? కానందుకా?"

"అదేం కాదు, అనుకోకుండా ఇరవై వేలు వచ్చినందుకు."

"ఏ లాటరీలో?"

"నువ్వెప్పుడూ ఇలాగే ఆలోచిస్తావు." కన్బొమలు చిట్లించాడు.

"మరేమిటి? అర్ధాంతరంగా ఇరవై వేలు ఎక్కడ్నుంచి వస్తాయో నా మట్టి బుర్రకు తోచలేదు."

"రామారావ్ లేడూ ... ..."

"ఎందుకు లేడూ, ఓసారి మనింటికికూడా వచ్చేడుగాదండీ!"

"అబ్బ, నన్ను చెప్పనిస్తావా? వూరుకోమంటావా?"

"చెప్పండి, చెప్పండి పాపం!"

"వాళ్ళ మామగారికి ఒక కొడుకూ ఒక కూతురూ ..."

"ఆ కూతురేనండీ రామారావు భార్య!"

"నే చెప్పను పో"

"ఇహ మాట్లాడనండి" రాజీకొచ్చింది రాధ

"భార్య వాటా ఇవ్వమని అడిగిందట్ట ఆమె చేతనే. ఇవ్వనన్నాట్ట ఖచ్చితంగా. నీ లెక్క ఇట్లాకాదు నేను కుదురుస్తాలే అనుకున్నాట్ట."

ఇచ్చినమాట మరిచిపోయి "నోటీస్ పంపి వుంటాడు" అన్నాది రాధ.

"అంతదాకా రాలేదు. మీ అమ్మాయి నాకవసరం లేదు. పంపించేస్తున్నాను అని బెదిరింపు లెటర్ వ్రాశాట. మామగారు పరిగెత్తుకొచ్చి సంగతి తెలుసుకొని కాళ్ళు పుచ్చుకుని ఇరవై వేలతో బయటపడ్డాట.

"పేరు మోసిన లాయర్లు అంతకంటె ఇంకేం చేస్తారండీ? ఆమె మాటలలో ధ్వనించిన చీదరింపు గుర్తించి "ఏం తప్పా? న్యాయంగా రావాల్సిన ఆమె వాటా అడిగినా ఇవ్వకపోతే అలా చేయరాదేం? తప్పా. తప్పున్నరా? పెండ్లికాక ఇంట్లోనే వుండిపోయే వృద్ధకన్యలకు వాటా ఇవ్వటంలోనే ఔచిత్యంవుంది. ఎందుచేత నంటే చదువు సంధ్యలు గాని, గుడ్డగోచులుగాని, మొగపిల్లలతో సమానవ్యయంలోనే వున్నారు గనుక. పెళ్ళిళ్ళయి అత్తవారింటికి వెళ్ళి హాయిగా కాపురాలు చేస్తున్న ఆడపిల్లలకెందుకు ఆస్తిలో భాగం పెట్టాలి మీ రామారావునే తీసుకోండి. పదివేలు కట్నం ఇచ్చారు ఐదువేలు భార్యకు సొమ్ము చేయించారు. అంత పొన్నుమీద మోటార్ బైక్. ఆషాఢ టీకి ట్రాన్సిస్టర్. ఏడాదిలోపల బంగారు చైను రోలెక్సు వాచ్. భార్య కాపురానికి వచ్చేటప్పుడు ఇంటికి పట్టిన సామాను. ఆఫీసు క్వార్టర్సుకి మోడరన్ ఫర్నిచర్. పండుగకు ఊరికి పోయినప్పుడల్లా ట్వీడ్ ప్రస్తుత కాలంలో టెర్లిన్ సూట్ ప్రాక్టీసుకిచ్చిన పది వేలు కాకుంటేగాని మన మొహం చూడరు అంటే పంపిన సరికొత్త కాదు. ఏం లోపం చేశారు వాళ్ళు? ఏం అగౌరవం చేశారని వాళ్ళనిలా అవమానించటం? ఉన్నదా ఒక్క కొడుకు అతనికి పెద్ద చదువు అబ్బలేదు. పెళ్ళయింది కనుక పిల్లలు పుడుతున్నారు. వయసులోనే ఉన్నాడు గనుక ఎంత మందో చెప్పలేం. మొదటి నుంచి జమిందారీ బ్రతుకులు, చదివిన చదువుకు పెద్ద వుద్యోగాలుగావు చిన్నవి చేయలేడు బ్రతికిన హోదాకు. రేపు వాళ్ళెల్లా బ్రతుకుతారా అని ఆలోచించటం ఆ తండ్రి తప్పిదమా తనభార్య కింద ఖర్చుపెట్టినంతా బావమరిదికిమిగిలిందా? భార్యకు రెట్టింపు కాలేదూ? న్యాయవాది పట్టాపుచ్చుకున్న తను ఇలాగేనా చేయ్యటం? వాళ్ళు తన కేం తక్కువ చేశారని?" కోపంతో. జుగుప్సతో ఆమె ముఖం ఎర్రబడింది.

ఎంతో పానుతో మరెంతో ఉత్సాహంతో ఎడ్వాన్స్ బుక్కింగు హిందీ సినిమా టిక్కెట్లతో ఇంటికివచ్చిన కృష్ణమూర్తి. భార్య వైఖరికి నిరుత్సాహం. సినిమా విముఖత్వం విసుగు అసహనంగా పరిణతమైనాడు.

అతని మూడ్సుని ఎంతమాత్రం గమనించని రాధ "మీ ఉద్దేశమేమిటి?" అన్నది.

రామనాథయ్యగారి విషయం ఆలోచిస్తూ కూరుంటే అయినట్లే" అన్నాడు కఠినంగా

అతని కంఠస్వరంలోని ఆకస్మిక తీవ్రతకు విస్తుపోయి వెంటనే తమాయించుకొంది. అతని మనసులోని విషయం లీలగా వూహించింది. అయితే. అర్థం కానట్లు "మీరుచెప్పింది నిజమే ననుకోండి' అన్నది.

ఆ తర్వాత చెప్పేదేముంది? జేబులోని టిక్కెట్లు జన్మ సార్థక్యం చెందింది.

మర్నాడు ఇంటికొస్తూనే "మీ నాన్నగారు లెటర్ రాశారోయ్' అన్నాడు.

"ఏమిటో?"

"తెలియదా ఏమిటి? ఉగాది ఆహ్వానం" గుంభనగా నవ్వుతూ. ఆమెకు తెలిసినా అతనను కున్నా. ఆ నవ్వుకు అర్థం ఆమె పసిగట్టేసింది. "శుభవర్తమానానికి బదులు పాలకోవా' అన్నది ఆమె కూడా నవ్వుతూ.

* * *

"ఏమేవ్, రాధమ్మా, అలుడూ వచ్చారుచూడు! లోపలికో కేకవేసి. ఏమోయ్ కృష్ణమూర్తి. ప్రయాణం చికాకులేకుండా జరిగింది గదా? ఈ కాలపు ప్రయాణాల సంగతి అడిగనవసరం లేదు. అంటూనే. "అమ్మాయ్ సీతా. అక్కయ్యకు, బావకు కాళ్ళకు నీళ్ళవ్వు. బాబూ తువ్వాలు తీసుకురా. తల్లి నువు రాకపోతే ఎందుకు ఇంకా రానట్లే వుంది. రాధమ్మా. ఉగాది ఉదయాన ముంగిట్లో ఉగాది లక్ష్మి వచ్చినట్లే" ఆనందానుభూతి చెందాడాయన కుమార్తెను చూచి.

కృష్ణమూర్తి శుభసూచకమే అనుకున్నాడు. అభ్యంగన స్నానాలు దైవధ్యానం. ప్రసాద స్వీకరణ. నూతనవస్త్ర బహూకరణ. పిండివంటలతో అకాలానికి పండుగ భోజనం. ధుకాయో సంక్రాంతి. సాయంత్రం ఫలహారాలు కాఫీలు. పెద్ద బావమరది కోరికపై దేవాలయానికివెళ్ళటం పునః గృహప్రవేశం. చిన్నా పెద్దా, ఆడామొగా కొద్దిగొప్పా స్పర్ధలతో మాటలు. పాటలు. ఆటలు తదనంతరం స్నానం భోజనం. నిద్రా వరుసక్రమంలో జరిగిపోయినాయి. వీటితో అతను చేయదల్చుకున్న సంభాషణ లేక కార్యక్రమం జరగనేలేదు అతని శరీరానికి మాత్రమే నిద్ర. మనసుకు మాత్రం రాలేదు. అవడమేగాని అది మాత్రం ఏ ముఖం పెట్టుకొని వస్తుంది? బోల్డంత బృహత్కథకంముందుండగా నిశ్చింతగా నిద్రెలా? అనుకున్నపని అయిపోతే మరుసటిరోజు పొద్దునే వెళ్ళిపోదామనుకున్నాడు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మర్నాడు ఆగిపోవటానికే నిశ్చయించుకుని రేపటి ప్రోగ్రాం గురించి ఆలోచనల కుపక్రమించాడు.

భర్త అవస్థను గమనిస్తూనే వున్న రాధ మాత్రం అతని ఆలోచనల కేమాత్రం భంగం కలుగకుండా మేడమీద తమ్ముళ్ళతో చెల్లాయిలతో కబుర్ల కాలక్షేపం చేసి నిశ్చింతగా నిద్రపోయింది.

మర్నాడు అందంగా ఆశలతో తెల్లవారింది. స్నానపానాలు. కాఫీ ఫలహారాలు అనంతరం - అలవాటు కాకపోయినా - అంతకన్న అక్కడ ఇంగ్లీషు పత్రికలువగైరా ఏమీ వుండవు కనుక తెలుగువార్తాపత్రికపఠన ముగించి వాకిట్లోకొచ్చేసరికి తెల్లవారు ఝామున వెళ్ళిన మామగారు పొలంనుంచి వస్తున్నారు. "ఏమోయ్, తోచటల్లేదు గావును మీ బోటి పట్నవాసపు నాగరికులకు ఈ దిక్కుమాలిన పల్లెటూళ్ళం నచ్చుగాని ఓ చెంబెడు నీళ్ళు పోసుకొనివస్తా కూర్చో-"అంటూ పెరటవైపు వెళ్ళిపోయినాడు.

ఈ అభిప్రాయానికి ఓనరు ఆయన ఎంత మాత్రం కాడు...ఇదివరకే పండుగకు ఆహ్వానించినా "నువ్వెళ్ళు రాధా! నన్నెందుకు చంపుతావ్?" అనేవాడు.

"మీరు రాకుండా నేనొక్కదాన్నే వెళ్ళితే మాత్రం ఏం బాగుంటుంది నేనూ వెళ్ళను" అతని తత్వానికి మందేలా వాడాలో తెలిసిన రాధ అనేది.

"ఇంకేమైనా వున్నదా! మీ నాన్నగారు తను అనకుండానే. "నేనెంత దుర్మార్గుణ్ణో" అని వాపోయే పర్యంతం చేస్తారు" దానికన్న ఆ దిక్కుమాలిన పల్లెటూళ్ళో తోచక చావటమే మేలు. అయినా రాధా! ఓ క్లబ్బు లేదూ పాడూ లేదు. తిరుగుదామన్నా విశాలమైన వీధుల్లేవు. ఎందుకు నన్ను వేధించడం?

"నెలల పర్యంతం నేను వుండట్లేదేమిటండీ? ఒక్కరోజు భాగ్యానికి బెంబేలెత్తుతారు?"


నిజమే! ఆ ఊరికెళ్ళే చాలు ఈవిడ తనకి కన్పించదు. అమ్మకు అరంగుళం మాత్రమే దూరం. ఇక్కడేమో క్లబ్లు, అనాథ సేవ, టీచి షికార్లు అలవాటైన మనిషి. ఏం ఆడవాళ్లో అర్థం కారు" అనుకునేవాడు.

రేడియో సిలోన్ స్టేషన్ హిందీ పాటేదో విన్పిస్తున్నది. మామగారు ఉతికిన ధోవతి, ఉత్తరీయంతో ముస్తాబై "ఈ సొంత వ్యవసాయమంటే ఇంతేనోయ్, ఒక్కక్షణం తీరదు. అప్పుడెళ్ళానా? ఇప్పటికి వదిలించుకొచ్చేసరికి తాతలు దిగివచ్చారు" ఓ కుర్చీలో సుఖాసీనులై సెలవిచ్చారు.

చటుక్కున ఏమనాలో తోచక "నిజం! నిజం!" అన్నాడు కృష్ణమూర్తి. గుంభనగా


## 1968 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టుకార్డు మీద ఏ పుష్పం పేరైనా వ్రాసి మీ అడ్రసు తెలపండి. మేము మీకు రాబోయే పన్నెండు నెలలలో జరుగు ముఖ్య సంఘటనలు, అనగా వ్యాపారంలో లాభనష్టాలు



సర్వీసులో ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్లు, పిల్లల జననం, వివాహం, ముఖ సలతో షాలు, మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానాలు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజి అదనం. ఒక తఫా చూచిన తృప్తి చెందగలరు.

**PT. DEV DUTT SHASTRI**
Raj Jyotshi (A. J. W.) P. B. No. 86
JULLUNDUR CITY

మీసాల దాటున నవ్వుకోటానికి ఆయనకు మీసాలేవు. అందుచేత విశాలంగా బయటికే నవ్వేశాడు. "నీవేదో బుద్ధిమంతుడివి గనుక మర్యాదకు అలా అన్నావుగాని, నిజానికి మీరొప్పుకోరు "అంత కష్టంగా వుంటే" మానేయరాదా అని అనగలరు. మీకు చేతగాదు. మాకు చేసినయీ చేయలేక మానేస్తాం. ఇక తిండెట్లా! బెంగాల్లో జాతర్లు జరుగుతున్న దిందుకేనా? బీహారు క్షామం సంగతేమిటి? ఈ తరం వాళ్ళకు ఆరంభశూరత్వమే గాని, ఆసాంతం నిర్వహించే కార్యశూరం లేదు. ఎక్కణ్ణుంచో శుభాలు వుటవుడియంగా వచ్చి పడాలని, పడుతున్నవని అనుకుంటారు. అందరూ క్లబ్బుల్లో పేకాడుకుంటూ, ఇంగ్లీషు సినిమాలు చూస్తూ, బీచిలో వెన్నెలస్నాతుస్లు గడుపుతూవుంటే తిండినెవరు పండిస్తారు? కడుపునిండితే అదే గాని ఖాళీకడుపుతో కోపవస్తుంటే ఆజెం ఆడు తావ్ వ్రిటాయివుంటే గాదుటోయ్ ఇలునిలిచేదీ, తాటాకులతో గడ్డితో ఇల్లైపోతుందేమిటి?"

ఈ రకంగా సాగినధోరణి ఇండియాలో ఆహార సమస్య ఏ విధంగా పరిష్కరించవలసిందీ, ఇండో-పాక్ వైఖరులు, చైనా కుతంత్రాలు, ఈ యేడు చింతకాయల కొరత, మామిడిపంట ఎలావుంటుందో అనే చింత, మీకి మళ్ళీ, ఒక్కసారి స్త్రీలమీదికి దూకింది. చదువులు వుద్యోగాలు, హక్కులు సందర్భాన్ని పురస్కరించుకొని, తన మిత్రుడు రామారావు, ఉదంతం వివరించాడు కృష్ణమూర్తి.

ఆయన మరోసారి విశాలంగా నవ్వి, "విజం సామోపాయం వృథా బినవ్వుడు, దండోపాయమే కాదుటోయ్ శరణ్యం. మా రోగా జరిగింది. అయినా పిచ్చిగాని హక్కులేనివాటికే ముప్పతిప్పలు తాము పడి ఎదుటివారిని పెట్టే ఈ కాలంలో, నాయనా నాకు హక్కువున్నది అని ప్రతిపాలుకుంటే ఇక చెప్పేదేమిటి? పిల్ల పూరుకుంటేమాత్రం మొగుడు పూరుకుంటాడు టోయ్ వీళ్ళేపిల్ని మర్యాదగా బాబూ, నీ భాగం ఇదిగో అని, పెండ్లికాగానే పంచి పంపెయ్యటం ఉత్తమం."

మామగారు తనకు అనుకూలంగా వున్నందుకు లోలోపల సుముఖుడైనా బయటికి, "అదేమిట్లెండి. అందరూ అలాగే వుంటారా?" అన్నాడు కృష్ణమూర్తి, ఆ అందరూ మామలో అల్లుళ్ళో తెలీకుండా.

* * *

"రాధా"

"ఊఁ" అన్నది ఇలస్ట్రేటెడ్ వీక్లిలోనుంచి తలెత్తి.

ఏ రకంగా మొదలుపెట్టాలో తోచక తికమక పడుతున్నాడు. అతని అంతరంగం గ్రహించిన రాధ "రామారావుగారు మళ్ళీఏమైనా పార్టీ ఇస్తారా?" అన్నది ఆధారం అందిస్తూ.

"మనమే ఇద్దాం రాధా ఈ సారి."

"ఎందుకట?"

"రామారావులాగానే—"

"అందుకేకదూ.... నాకుతెలియక అడుగుతాను. ఇవ్వదల్చుకుంటే వాళ్ళివ్వరుటండీ? మన మధ్యగేదేముంది? ఎవరిపిల్లల మంచిచెడ్డలు వాళ్ళకు తెలియవూ? మనం నేర్పేదేమిటి?"

ఆమె ఇంతమాత్రం సుముఖంగా వుంటుందని అతననుకోలేదు, ఆ రోజు రాధ కోపం చూచిన తర్వాత.

"నేనుచెప్పింది చేస్తావా? చెయ్యవా?"

ఆమె చప్పున లొంగిపోయింది.

చెప్పండి."

లెటర్ వ్రాయి మీ నాన్నగారికి.

"వ్రాస్తాను."

వారం, పది, ఇరవైరోజులైనా ఇతర విషయాలు నిపోవచ్చినయ్ గాని ఆ విషయమై లెటర్ వ్రాయలేదు, మిత్రుడ్ని సలహా అడిగాడు. ప్రతిమాలితే వింటారుటయ్యా, జుట్టు పుచ్చుకో"

* * *

సాయంకాలం చల్లని గాలి వీస్తున్నది. మబ్బులు గుంపులు గుంపులుగా పరుగుదీస్తున్నయ్. చల్లని పిల్లగాలి స్పర్శకు పుస్తకంలోనించి తలెత్తిన రాధ పచ్చేసైమైంది. సమయానికి వానవొచ్చేట్లుందే." అనుకుంది, కాని వాన రాకముందే కృష్ణమూర్తి వచ్చాడు.

ఎదురు వెళ్తూ. ఏం అలా మొహం వాడిపోయింది?" అన్నది.

"మధ్యాహ్నం నుండి ఒకటే తలనొప్పి దంచేస్తున్నది."

"అక్కడే బాధపడకపోతే ఇంటికి రాలేకపోయినారా?"

"అర్జంటుగా చూడవలసిన పనులవల్ల..."

"ఓ ఆస్ప్రిన్ వేసుకు కాఫీ తాగటానికన్నా తీరికచిక్కలేదా?" "..............

ఏం మనుషులో బాబూ, వాళ్ళ శరీరారోగ్యం సంగతైనా వాళ్లాలోచించుకోకపోతే ఎట్లా?" వ్యగ్రతంగా అనుకుంటూ యాస్ప్రో కాఫీ తెచ్చింది. అమృతాంజనం రాసి నెమ్మదిగా తల నొక్కుతూ కూర్చుంది.

"ఎందుకు వృధాగా శ్రమపడతావ్ అదే తగ్గిపోతుంది.

"జానాను. తగ్గిపోతుంది. ఏదో నా అజ్ఞానం నాదనుకోండి.

ఆ కబుర్లు ఈ కబుర్లు చెప్తుండగానే అరగంట గడిచిపోయింది, కృష్ణమూర్తి తలనొప్పి మరిచిపోయినాడు మాటల్లో

"ఇప్పుడెలాగుంది? కొంచెం తగ్గిందికదూ? బట్టలు మార్చుకోండి. కాస్సేపు బీచ్ కెళ్దాం పూర్తిగా తగ్గిపోతుంది."

"ఇవ్వాళ సినిమా అనుకున్నాం కదూ" అన్నాడు లేస్తూ.

మించిపోయిందేముంది? రేపెళ్దాం లెండి, సినిమాకీ, తలనొప్పికీ. బట్టకదా?"

విసురుగాలికి మేఘాలు చెదిరిపోయినయ్. మబ్బులు విడిపోయిన ఆకాశం నిర్మలంగా నీలంగా వుంది, కాళ్లకింద ఇసుక హాయిగావున్నది, వాతా



(కైలాస, ఎల్లోరా) సీతాపహరణ దృశ్యం

వరణం ఆహ్లాదంగా ఆనందకరంగా వున్నది.

కాని కృష్ణమూర్తికి మధ్యాహ్నం విషయం గుర్తొచ్చింది. చిరాగ్గానే వున్నాడు. "అమ్మాయ్ వాటాకోరకు నీ ప్రయత్నం బాగానేవున్నదికాని, నీవు నా తత్వం అర్థంచేసుకోలేదు. నీకొక నీతి నాకొక నీతి వుండాలని నే నెప్పుడూ అనుకోను. ఏది ఒకరికి చెబుతానో నేనూ అదే ఆచరిస్తాను. రాధ పెళ్ళికి పూర్వమే విల్లు వ్రాశాను. విల్లు కివ్వట్లోతొందరేంలేదు. ఇలాగే ముందేం గొడవలొస్తాయోనని. దాని ప్రకారం స్థిరచరాస్తుల్లో రాధ వాటాకొచ్చినవి పాతికవేలు మాత్రమే. అదీ నా బుద్ధిపూర్వకంగా వ్రాశాను గనుకనే. ఆడపిల్లలకు ఇస్తే తీసుకునే హక్కేగాని. బుద్ధ నీచేసి తీసుకునే హక్కు గౌరవనీయులైన ప్రభుత్వంవారు ఇంకా ప్యాస్ చేయలేదు. పెళ్ళికి ముందర నేనుచెప్పిన మాట నీకు గుర్తు వుండే వుంటుంది. కట్నం తీసుకుంటారా అభ్యంతరం లేదు. లేదా ఆ సొమ్ము అమ్మాయి పేర బ్యాంకులో వుంచుతాను. మీ ఇష్టం. కట్నం తీసుకోవాల్సిందేనని కాకపోతే తమ హోదాకు తక్కువౌతుందని మీ నాయనగారు అన్నారు. పదిహేనువేలు కట్నం తీసుకున్నవారికి తగినట్లు పెండ్లి చేయాలంటే పదివేలన్నా లేంది ఏం ఘనంగా వుంటుంది? ఆమె భాగం పెళ్ళికే సరిపోయింది. ఇక అక్కడికి రాధను పంపేటప్పుడు గాని, ఆమెభర్తకు బహూకరించిన దిన్నా, పెదా కానకలె తెవేమి పది పదిహేను వేలు నా వాటాలోదే వాడాను. రాధ నా కూతురు అన్న గుర్తు నాకున్నది కానుక. ఇందు వెంట పిలువకలుకూడా పంపిసున్నాను. ఇంకేమైనా ఇవ వలసినది వుంటే తెలియజేయి. పువ్వుల్లో పెట్టి పంపిస్తాను ఆశీస్సులతో మామ.

ఆపీసులో అయితే రాధ క్రిందఅయిన కర్చుల జాబితాచూచి సిగ్గుపడ్డాడు. రామారావు సలహాకు లొంగిపోయిన తన బలహీనమైన మనసును తలచుకొని నవ్వుకొన్నాడు.

దూరాన సముద్రంతో చెలిమిచేస్తున్న అంబరాన్ని చూస్తూ "ఆకాశంవంగిందండీ" అన్నదిరాధ.

ఆకాశం వంగదు రాధా. అలా అని భ్రమ కల్గిస్తుంది! అన్నాడు కృష్ణమూర్తి.